క్లుప్తంగా

గుర్రం జాషువాకు నివాళి



గుడివాడటౌన్: స్థానిక షా గులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో ఆదివారం మహాకవి గుర్రం జాషువా 128వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకుడు పేర్లి దాసుకు కవి కోకిల గుర్రం జాషువా స్ఫూర్తి సాహితీ పురస్కారం – 2023 అందజేశారు. కార్యక్రమంలో కోగంటి గాంధీ, గ్రంథాలయ అధికారి బీరం వెంకటరమణ, అబ్దుల్ గఫార్, బండి గోవర్ధనరావు, లంకపల్లి లాజరు, జీఎస్ శుభాకరరావు, డీఆర్‌బీ ప్రసాద్, పీబీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత



అడ్డాడ(పామర్రు): గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీలో గుంటూరు వెంకటేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందారు. వైఎస్సార్ బీమా పథకం కింద తక్షణ సాయంగా మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేల నగదును మృతుడి కుటుంబానికి అందజేశారు. పామర్రు శాసనసభ్యుడు కైలే అనిల్‌కుమార్ ఆదేశాల మేరకు స్థానిక పార్టీ నాయకులు పామర్తి వెంకటేష్ మృతుడి కుటుంబ సభ్యులకు నగదు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగరాజు, రాంబాబు పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు లక్కీ డ్రా స్కీమ్

గుడివాడటౌన్/కైకలూరు: మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని గుడివాడ డిపో పరిధిలోని ఆర్టీసీ ప్రయాణికులకు లక్కీ డ్రా ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ డి.రాజేష్ కుమార్, ఆర్టీసీ డిపో అధికారి సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలోని గుడివాడ – బంటుమిల్లి, గుడివాడ – కైకలూరు, గుడివాడ – మచిలీపట్నం రూట్లలో ప్రయాణికులకు ఈ లక్కీ డ్రా వర్తిస్తుందన్నారు. ప్రయాణికులు వారి టికెట్ వెనుక పేరు, ఫోన్ నంబర్ వేసి బస్‌లో ఏర్పాటు చేసిన డ్రా బాక్స్‌లో వేయాలన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఇకపై ప్రతి 15 రోజులకు ఒకసారి డ్రా తీసి, విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పామర్రు: పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఉత్సాహంగా జరిగింది. స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో 1983–84 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల రెండో ఏడాది గెట్ టు గెదర్ కార్యక్రమం స్థానిక పాల శీతల కేంద్రం కల్యాణ మండపంలో నిర్వహించారు. ఆలనాడు తమకు చదువులు చెప్పిన గురువులను పూజించారు. సీతామహాలక్ష్మి, సుబ్బాయమ్మ, సీతామహాలక్ష్మి గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వారి వారి కుటుంబ విషయాలను చర్చించుకుని మురిసిపోయారు. చిలిపి చేష్టలను గుర్తు తెచ్చుకుని సంబరపడ్డారు. తదుపరి పరిచయ కార్యక్రమాలను పూర్తి చేసుకుని అందరూ కలిసి సహపంక్తి భోజనాలను చేశారు. సినీ గీతాలకు డ్యాన్సులు చేస్తూ ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా కార్యక్రమం నిర్వహించారు. తాము చదివిన పాఠశాలకు తమ వంతు సహాయ సహకారాలను అందించాలని తీర్మానించారు. కార్యక్రమంలో బొంతు సుధాకర్‌రెడ్డి, ఏ.సుధాకర్‌రెడ్డి, ఘంటసాల సాయిరాం, హుస్సేన్, వెంకటలక్ష్మి, అనూరాధ, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

స్వచ్ఛతే జీవన విధానం కావాలి

వాడవాడలా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు



పామర్రులో రోడ్డు శుభ్రం చేస్తున్న నాయకులు, అధికారులు



గుడివాడలో రోడ్లు శుభ్రపరుస్తున్న కమిషనర్ మురళీకృష్ణ తదితరులు

పామర్రు: స్వచ్ఛతే ప్రతి ఒక్కరి జీవన విధానం కావాలని పామర్రు మండల పరిషత్ వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పామర్రు, గుడివాడ, కైకలూరు నియోజకవర్గాల పరిధిలో ఆదివారం గ్రామ గ్రామాన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రహదారులను శుభ్రం చేశారు. వైస్ ఎంపీపీ మాట్లాడుతూ.. స్వచ్ఛ గ్రామాల సాధనే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో అందరూ పాలు పంచుకోవాలన్నారు. శుభ్రమైన పరిసరాలు ఆరోగ్యానికి నిలయాలు అని చెప్పారు. గ్రామంలోని వీధులు, డ్రెయినేజీల్లో ఉన్న చెత్త చెదారాలను శుభ్రం చేయిస్తున్నామని అన్నారు. గ్రామస్తులు కూడా తగు విధంగా సహకరించాలని కోరారు. సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో అక్టోబరు 2వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. గ్రామంలోని 20 వార్డుల్లో ఎక్కడా చెత్తా చెదారాలు లేకుండా తగు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, పామర్రు గ్రామ సర్పంచ్ కేతావతు కస్తూరి, గ్రామ కార్యదర్శి సలీం, శానిటరీ సిబ్బంది నాగ, ఎంపీడీఓ వై.రామకృష్ణ, పారిశుద్ధ్య కార్మికులు రహదారులను శుభ్రం చేశారు.

గుడివాడలో..

గుడివాడటౌన్: పట్టణంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ తారీక్ ఏక్ గంటా ఏక్ సాత్ కార్యక్రమాన్ని పట్టణంలో ఆదివారం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంటే మనిషి ఆరోగ్యంగా ఉంటాడని, మనిషి తద్వారా సమాజం బాగుంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ కొంత సమయం స్వచ్ఛతకు పనిచేస్తే సమాజం పూర్తిగా పరిశుభ్రంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులచే స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో చెత్తను తొలగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్, కళాశాల కార్యదర్శి కేఎస్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్ పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండవల్లి, మండలంలోని గ్రామాల్లో ఆదివారం స్వచ్ఛతా సేవా కార్యక్రమాలు జరిగాయి. మండవల్లిలో జరిగిన స్వచ్ఛత కార్యక్రమంలో సర్పంచ్ మెండా రూన్సీ, ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, ఎంపీడీఓ సీకే వెంకటరమణ, ఈఓపీఆర్డీ బి.ఆనందబాబు, కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఇంగిలిపాకలంకలో జెడ్పీటీసీ సభ్యులు ముంగర విజయనిర్మల, సర్పంచ్ ఘంటసాల రత్నకుమారి ఆధ్వర్యంలో ఇంగిలిపాకలంకలో వాటర్ ట్యాంక్, డ్రెయిన్లను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు. సచివాలయ కార్యదర్శి జక్రయ్య, డిజిటల్ అసిస్టెంట్ శ్రీకాంత్, వెల్ఫేర్ అసిస్టెంట్ వినీత పాల్గొన్నారు.



పామర్రులో మొక్క నాటుతున్న కృష్ణారెడ్డి



మండవల్లిలో..

మొక్కల పెంపకంతో కాలుష్యం నియంత్రణ

పామర్రు: మొక్కల పెంపకంతో వాతావరణంలో కాలుష్యం నియంత్రించవచ్చని కృష్ణామిల్క్ యూనియన్ జిల్లా బోర్డు డైరెక్టర్ బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక బల్కు మిల్క్ కూలింగ్ కేంద్రంలో ఆదివారం మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కృష్ణా మిల్క్ యూనియన్ అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు పిలుపు మేరకు పామర్రు క్లస్టర్ పరిధిలోని అన్ని పాల సేకరణ కేంద్రాలు బీఎంసీల వద్ద శుభ్రం చేసి మొక్కలను నాటామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ గోపిచంద్, పలు పాల సంఘాల అధ్యక్షులు, రూట్ సూపర్‌వైజర్లు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రాటా ఏర్పాటు



గుడివాడటౌన్: స్థానిక పెద్ద వీధి కొత్తపేటలో వేంచేసి ఉన్న శ్రీ విజయదుర్గ అమ్మవారి దేవస్థానంలో దేవీ నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం రాటా ఏర్పాటు చేశారు. నవరాత్రి మహోత్సవాలు విజయవంతంగా జరగాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. కొత్తపేట ఆలయంలో నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని, అందులో భాగంగా ఈ రాటా ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఆంజనేయ ప్రసాద్, కమిటీ సభ్యులు పెద్ది రమణ, పులపా మహేష్, మచ్చ ఉమాలు, విజ్జి, శ్రీను పాల్గొన్నారు.

నేడు గాంధీ సేవాశ్రమంలో జాతీయ జెండా ఆవిష్కరణ

మండవల్లి: గాంధీ జయంతిని పురస్కరించుకుని మండవల్లిలోని గాంధీ సేవాశ్రమంలో సోమవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) జాతీయ జెండా ఆవిష్కరిస్తారని కార్యనిర్వహణాధికారి శింగనపల్లి శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం గాంధీ జయంతి వేడుకలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



యాకమూరులో నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హారిక, ఎమ్మెల్యే కైలే తదితరులు

తోట్లవల్లూరు: ఆపదలో ఉన్న వారికి వైఎస్సార్ సీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ తెలిపారు. యాకమూరులో విశ్రాంత ఉపాధ్యాయుడు, దివంగత చింతకింద కిషన్‌రెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే అనిల్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, పార్టీ నాయకుడు ఉప్పాల రాము ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. మెగా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రతినిధి కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ, ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, స్థానిక పార్టీ నాయకుడు గాదె సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుమ్మమూరులో పరామర్శలు..

కుమ్మమూరులో ఇటీవల మృతిచెందిన మల్లంపల్లి రమ్యతేజ, కూరపాటి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆదివారం పరామర్శించారు. వారి మృతికి కారణాలను తెలుసుకోవటంతో పాటు ధైర్యంగా ఉండాలని, అండగా ఉంటామని సూచించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కర్రె బసవయ్య, అంజిబాబు, కూరపాటి వసంతరావు తదితరులను ఎమ్మెల్యే పరామర్శించారు. సర్పంచ్ బొమ్మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, పీఏసీఎస్ అధ్యక్షుడు చింతలపూడి సుబ్బారావు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం



ఎమ్మెల్యే డీఎన్నార్‌ను సత్కరించిన నిర్వాహకులు

కైకలూరు: ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి అనుసరణీయమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. ఏఎంసీ డైరెక్టర్ బేతాళ అన్నమణి ఆహ్వానం మేరకు కలిదిండి మండలం గుర్వాయిపాలెం హరిజనవాడ సీఎస్‌ఐ చర్చిలో జరిగిన కృతజ్ఞత కూడికలో ఆదివారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొని, వడ్డన చేశారు. తొలుత గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తిరుమాని రమేష్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవికుమార్, సర్పంచ్ బత్తిన ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు గోదావరి సత్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు వడుపు రామారావు, పోసిన కొండ, దుగ్గిరాల రంగారావు, గుడివాడ ఫణికుమార్, బోడిగెడ్డ కిషోర్, భాస్కర్, పాస్టర్ సురేష్, నల్లాని వెంకట నరసింహారావు, నల్లాని పెద్దిరాజులు, నేతల యాకోబు, చేబత్తిన అబ్రహం, బందిలా డేవిడ్ రాజు, కుర్రేళ్ల సంజీవరావు, కమతం సురేష్‌బాబు, బందిలా సులోమాన్, బేతాళ పద్మావతి, బందిలా ప్రేమానందం పాల్గొన్నారు.

బైబై బొజ్జ గణపయ్యా



పామర్రులో గ్రామోత్సవం నిర్వహిస్తున్న భక్తులు



గుడివాడలో అన్నసమారాధన నిర్వహిస్తున్న నాయకులు

పామర్రు: పామర్రు, గుడివాడ, కైకలూరు నియోజకవర్గాల పరిధిలో గణపతి మహోత్సవాలు ఆదివారంతో వైభవంగా ముగిశాయి. విశేష పూజలందుకున్న గణనాథులను మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, డీజే నృత్యాలతో గ్రామోత్సవం నిర్వహించి, బైబై గణపయ్యా అంటూ నిమజ్జనాలకు తరలించారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి చలువ పందిరిలో విశేష పూజలను నిర్వహించి అనంతరం స్వామిని అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. స్థానిక కాలువలో స్వామిని నిమజ్జనం చేశారు. కార్యక్రమాలను ట్రాక్టర్ పాము, గణేష్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

గుడివాడలో భారీ అన్నసమారాధన

గుడివాడటౌన్: స్థానిక మెయిన్ రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామివారి దేవస్థానంలో నిర్వహించిన శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాల ముగింపును పురస్కరించుకుని ఆదివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. శాంతి నిమిత్తం అన్నసమారాధన నిర్వహించినట్లు ఆలయ ఈఓ వీడీడీ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంటా చంద్రశేఖర్, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, పార్టీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలేటి చంటి, మట్టా జాన్‌విక్టర్, వై.విజయ్, కె.ఆంజనేయ ప్రసాద్, చుండూరి శేఖర్, కృష్ణమోహన్, రమణ కుమార్, కృష్ణ పాల్గొన్నారు.



కైకలూరులో భోజనాలు వడ్డిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

వినాయక చవితి పందిళ్లలో అన్నసమారాధనలు

కైకలూరు: గణపతి నవరాత్రుల ముగింపు సందర్భంగా పలు పందిళ్ల వద్ద అన్నసమారాధనలు ఆదివారం ఉత్సాహంగా జరిగాయి. కైకలూరు బైపాస్ రోడ్డు విఘ్నేశ్వర ఆలయం, వెలంపేట సిద్ధి వినాయక ఆలయం వద్ద జరిగిన అన్నసమారాధనల్లో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పాల్గొన్నారు. ప్రతి ఏటా గణపతి నవరాత్రులను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమాల్లో నాగిరెడ్డి కొండ, అంకెం త్రిమూర్తులు, దొండపండు రాము, కన్నా శ్రీను, ఈతకొట్టు శ్రీను, గంధం చిట్టిబాబు, పిచ్చికల రాము, పిచ్చికల దానయ్య, యర్రంశెట్టి అయ్యప్ప, మోహనరావు, బాలస్వామి, చొక్కా శ్రీనివాసరావు, గేదల సత్యనారాయణ, సాన శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవం



గుడివాడలో సీనియర్ సిటిజన్స్‌ను సత్కరిస్తున్న ఆర్డీఓ పద్మావతి తదితరులు



పామర్రులో వృద్ధులను సన్మానిస్తున్న తహసీల్దార్ భరత్‌రెడ్డి



మండవల్లి ఎంపీడీఓ కార్యాలయంలో తహసీల్దార్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో..

గుడివాడటౌన్: మూడు నియోజకవర్గాల పరిధిలో ఆదివారం ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 80 ఏళ్లు పైబడిన ఓటర్లను సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ పి.పద్మావతి మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నియోజకవర్గానికి చెందిన 5 గురు సీనియర్ సిటిజన్లను సత్కరించామన్నారు. మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, తహసీల్దార్ కె.ఆంజనేయులు, ఆర్ఐ నాగబాబు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక రాజేంద్రనగర్‌లోని మమతా వృద్ధుల ఆశ్రమంలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశామని సేవా సంస్థ అధ్యక్షురాలు దండమూడి జయలక్ష్మి తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ పి.చంద్రశేఖరరావు, జి.వసంతరావు, పి.సీతారామయ్య, బి.సత్యనారాయణ, సీహెచ్ నాగేశ్వరరావు, జి.నాంచారయ్య, బొగ్గారపు తిరుపతయ్య, కొనకళ్ల సీతయ్యలను ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు అర్జా ప్రసాద్, కార్యదర్శి వి.బ్రహ్మాజీ, కోశాధికారి చింతా రామకృష్ణ పాల్గొన్నారు.

వృద్ధులను గౌరవించి, ఆదరించాలి

పామర్రు: వృద్ధులను ప్రతి ఒక్కరూ గౌరవించి, వారిని ఆదరించాలని తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పలువురు వృద్ధులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. తహసీల్దార్ మాట్లాడుతూ సమాజంలో వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి అనుభవాలను తెలుసుకోవాలన్నారు. నిరాదరణకు గురైన వృద్ధులను వృద్ధ శరణాలయాల్లో చేర్పించాలని సూచించారు. సంగం సుబ్బారెడ్డి, దేవిరెడ్డి నాగిరెడ్డి, అచ్చియ్య తదితర వృద్ధులను సన్మానించారు. రాము పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వృద్ధ ఓటర్లు తోట కృష్ణ, చిగురుపాటి సుగుణమ్మలను సన్మానించారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ (రాము) మాట్లాడుతూ సీనియర్ సిటిజన్లను గౌరవించడం మన అందరి కర్తవ్యమన్నారు. సర్పంచ్ మెండా రూన్సీ, ఎంపీడీఓ సీకే వెంకటరమణ, తహసీల్దార్ కె.రాజ్‌కుమార్, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ జె.శ్రీనివాసరావు, మెండా సురేష్, వీఆర్వోలు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దాం

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పామర్రు: పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక గుడివాడ రోడ్డులోని శ్రీ శ్రీనివాస రెసిడెన్సీలో నియోజకవర్గ స్థాయి పార్టీ నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. గ్రామ గ్రామాన పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల ద్వారా విస్తృత పర్చాలని చెప్పారు. గ్రామాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల కన్వీనర్లుగా కాకర్ల వెంకటేశ్వరరావు, కళ్లం వెంకటేశ్వరరెడ్డి, రాజులపాటి రాఘవరావు, గణేష్, సోమేశ్వరరావులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఐదు మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఠంఛన్‌గా పింఛన్ పంపిణీ



పామర్రు: పామర్రు, గుడివాడ, కైకలూరు నియోజకవర్గాల పరిధిలో అక్టోబర్ ఒకటో తేదీ ఆదివారం తెల్లవారు జాము నుంచే పెన్షన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి పింఛన్ లబ్ధిదారులను పెన్షన్‌లను అందజేశారు. పామర్రు మండల పరిధిలో కొత్త పెన్షన్లతో కలిసి మొత్తం 7 వేల వరకు పెన్షన్లు ఉండగా తొలి రోజు 50 శాతానికి పైగా పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన పెన్షన్లను ఈనెల 5వ తేదీ లోగా పంపిణీ చేస్తామన్నారు. అర్హతే ప్రామాణికంగా పెన్షన్‌లను అందజేశామని, గత నెలలో కొత్త పెన్షన్లను అందజేశామని తెలిపారు.

విజయవాడ ఆస్పత్రిలో పింఛన్ అందజేత

పమిడిముక్కల: జగనన్న ఆశయాలకు అనుగుణంగా వలంటీర్లు ప్రజలకు సేవలందిస్తున్నారు. శభాష్.. వలంటీర్ అనిపించుకొంటున్నారు. గుర్రాల్లంకకు చెందిన అన్నపురెడ్డి నాగేశ్వరరావు గుండె సమస్యతో విజయవాడలోని ఓ కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వలంటీర్ అమ్మాజీ ఆదివారం విజయవాడ ఆస్పత్రికి వెళ్లి ఐసీయూలో ఉన్న నాగేశ్వరరావుకు నగదు అందజేశారు. ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్ ఇస్తున్న జగనన్నకు నాగేశ్వరరావు కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.